విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:222 | volume::1, Issue:222 | బుధవారం 11 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## జల్ జీవన్ మిషన్‌పై కేబినెట్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా గ్రామీణ గృహాలకు స్థిరమైన తాగునీటి సరఫరా అందించేందుకు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు మౌలిక వసతుల సృష్టిపైనే దృష్టి పెట్టిన ఈ పథకం ఇకపై ప్రజాకేంద్రిత సేవల అందింపుపై దృష్టి సారించనుందని ప్రధానమంత్రి చెప్పారు. స్థానిక పాలన వ్యవస్థల భాగస్వామ్యంతో పాటు డిజిటల్ పర్యవేక్షణ ద్వారా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం దేశంలో నీటి భద్రతను బలోపేతం చేయడమే కాకుండా ప్రజల ఆరోగ్య పరిస్థితులను కూడా మెరుగుపరుస్తుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు అందడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ మహిళల సాధికారతకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మోదీ తెలిపారు. ఇంటి వద్దే తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా మహిళల శ్రమ తగ్గి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి




- ప్రజల సమస్యలు విన్న కమిషనర్...
- మొత్తం 24 వినతిపత్రాల స్వీకరణ...
- త్వరిత పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు...


**హైదరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో పలు శాఖల అధిపతులు కూడా పాల్గొని ప్రజలు తెలిపిన సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 24 వినతిపత్రాలు అందినట్లు అధికారులు తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు అప్పగించి త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ వాటిని పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి వినతిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుపై పూర్తిగా ఫాలోఅప్ చేసి పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## కూకట్‌పల్లిలో పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభం



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కూకట్‌పల్లిలో హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువును ఆయన సోమవారం ప్రారంభించారు. చెరువులో గంగమ్మ తల్లికి హారతిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ సమర్పించారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ దేశంలోని మెట్రో నగరాల్లో అత్యంత సురక్షిత నగరంగా గుర్తింపు పొందిందని సీఎం పేర్కొన్నారు. అయితే ఆక్రమణలను తొలగించి కాలుష్యాన్ని నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లేదంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని అన్నారు. హైడ్రా ఏర్పాటుపై ప్రారంభంలో విమర్శలు వచ్చినప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ చర్యలు తీసుకున్నామని సీఎం చెప్పారు. నల్లచెరువు పునరుద్ధరణ తర్వాత వేలాది మంది ప్రజల ముఖాల్లో ఆనందం చూసి సంతోషం కలిగిందని తెలిపారు. పునరుద్ధరించిన చెరువుల చుట్టూ పార్కులు, వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఆట స్థలాలు కల్పించాలని సూచించారు. చెరువుల పునరుద్ధరణ సమయంలో కొందరికి నష్టం కలిగే అవకాశముందని, పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. అవసరమైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు అందించి, నిజంగా నష్టం జరిగిన వారికి నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. అహ్మదాబాద్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, ఉత్తరప్రదేశ్‌లో గంగానది రివర్ ఫ్రంట్ నిర్మాణం చేసినట్లే హైదరాబాద్‌లో మూసీ నది పునరుద్ధరణ చేపట్టాలని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో రాహుల్‌కు మద్దతుగా ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి గట్టిగా మద్దతు తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ప్రియాంక కొనియాడారు. ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి అనుమతితో సభలో మాట్లాడిన ప్రియాంక గాంధీ అధికార పక్షంపై విమర్శలు చేశారు. ప్రతిరోజూ నెహ్రూజీని విమర్శించే వారు ఇప్పుడు ఆయనను ఉటంకించడం ఆశ్చర్యంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన నాయకుడు నెహ్రూజీ అని ఇప్పుడు చెప్పడం చూస్తే ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఈ వ్యాఖ్యలకు ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీని సమర్థిస్తూ గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి తలవంచని నాయకుడు ఈ దేశంలో ఒక్కరే ఉన్నారని, ఆయనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అని ప్రియాంక పేర్కొన్నారు. లోక్‌సభలో నిజం మాట్లాడటానికి ఆయన వెనుకాడరని, కానీ ప్రభుత్వం ఆ నిజాన్ని అంగీకరించలేకపోతుందని విమర్శించారు. ఇదిలా ఉండగా స్పీకర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు కూడా స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా తమను తాము నిబంధనలకు అతీతంగా భావిస్తే వారిని నిలదీయడం అవసరమని పరోక్షంగా రాహుల్ గాంధీపై వ్యాఖ్యలు చేశారు.

## మొజాంబిక్ వరదలపై భారత సహాయం



**న్యూఢిల్లీ:** మొజాంబిక్ దేశంలో సంభవించిన భారీ వరదల నేపథ్యంలో భారత్ మద్దతు ప్రకటించింది. ఆ దేశంలోని మధ్య మరియు దక్షిణ ప్రాంతాలను ప్రభావితం చేసిన వరదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో మానవతా సహాయం మరియు విపత్తు సహాయక చర్యల భాగంగా భారత్ తక్షణ సహాయాన్ని అందిస్తోంది. భారత్ నుంచి 500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తక్షణ ఆహార సహాయంగా పంపించారు. అలాగే గుడారాలు, పరిశుభ్రత కిట్లు, పునరావాసానికి అవసరమైన వస్తువులతో కూడిన 10 మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రిని పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ సహాయాన్ని భారత నౌకాదళ నౌక ద్వారా మొజాంబిక్‌కు తరలించారు. ఇవే కాకుండా అత్యవసర వైద్య అవసరాల కోసం మూడు టన్నుల ప్రాణ రక్షక ఔషధాలను కూడా పంపించారు. ఇప్పటికే సముద్ర మార్గం ద్వారా 86 మెట్రిక్ టన్నుల ప్రాణ రక్షక మందులను మొజాంబిక్‌కు అందించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. మానవతా, వైద్య, లాజిస్టిక్ సహాయాల రూపంలో మొజాంబిక్‌కు మరింత మద్దతు అందించేందుకు భారత్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతం మరియు ఆఫ్రికా దేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ తన బాధ్యతను కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

## హైకోర్టులో భద్రతా లోపం..



**జబల్‌పూర్:** మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్‌పూర్ బెంచ్‌లో జరిగిన తీవ్ర భద్రతా వైఫల్యంపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. కోర్టు ప్రాంగణంలో భద్రతా లోపం ఆరోపణలపై ఒక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సహా నలుగురు పోలీసు సిబ్బందిని మంగళవారం సస్పెండ్ చేశారు. ఒక పిటిషనర్ కోర్టు హాలులోకి పిండంతో ప్రవేశించిన ఘటన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. సోమవారం జరిగిన ఈ ఘటనలో రేవా జిల్లాకు చెందిన దయాశంకర్ పాండే అనే వ్యక్తి తన పిటిషన్ విచారణ కోసం హైకోర్టుకు వచ్చాడు. గేట్ నంబర్-6 ద్వారా కోర్టు ప్రాంగణంలోకి ప్రవేశించి జస్టిస్ హిమాన్ష జోషి కోర్టు హాలులోకి వెళ్లాడు. విచారణ జరుగుతున్న సమయంలో తన బ్యాగులో నుంచి ఒక పిండాన్ని తీసి న్యాయమూర్తి వేదికపై ఉంచి తనకు న్యాయం చేయాలని కోరాడు. ఈ ఘటనతో కోర్టు హాలులో ఒక్కసారిగా కలకలం రేగింది. పోలీసులు విచారణ చేపట్టగా అది అతని భార్యకు గర్భస్రావం కావడంతో మృతిచెందిన పిండమని వెల్లడైంది. ఈ సంఘటన కోర్టు భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన జబల్‌పూర్ ఎస్పీ సంపత్ ఉపాధ్యాయ భద్రతా వైఫల్యానికి బాధ్యులని భావిస్తూ నలుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో ఏఎస్ఐ మున్నా అహిర్వార్, హెడ్ కానిస్టేబుళు బ్రహ్మదత్ ఖత్రీ, అరుణ్ ఉపాధ్యాయ, కానిస్టేబుల్ ప్రతీక్ సోంకర్ ఉన్నారు. దయాశంకర్ పాండే తన కుటుంబంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడులు చేస్తున్నారని, స్థానిక పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. అదే పిటిషన్ విచారణ రోజే ఈ ఘటన చోటుచేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది.


## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే



**ఎల్లారెడ్డిపేట మార్చి 10 :( మన వార్త ప్రతినిధి )**అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని ఏజిపి వసుల కృష్ణ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఏజీపీ కార్యాలయంలో సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, స్త్రీ విద్య విప్లవానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలేనని అన్నారు. కులవివక్షత విద్యాభ్యాసంకై నిరంతరం కృషి చేశారన్నారు,చదువుల తల్లి సరస్వతి ఉన్నదో లేదో కానీ అట్టడుగు వర్గాలకు విద్యను అందించి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అన్నారు అట్టి మహాత్ముల జీవిత చరిత్ర ను పాఠ్యపుస్తకాలలో ప్రభుత్వం పొందపరిస్తే కొత్త తరానికి మంచి మార్గాన్ని అందించగలుగుతామన్నారు, ఈసందర్భంగా బిసి సంఘాల జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి మాట్లాడాతూ స్త్రీ విద్య సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆమే ప్లేగువ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ అసువులు బాసినట్లు గుర్తు చేసుకున్నారు ఆధునిక మహిళా విద్య విప్లవానికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీ వర్గాల ప్రజల పక్షాన నిలబడి అంటరాని అసమానతలు కలిగిన ఈ సమాజంలో ప్రభుత్వ పాఠశాలలను నెలకొల్పనప్పటికీ పాఠశాలలు నెలకొల్పి అందరికీ విద్యను అందించిన విజ్ఞానజ్యోతి అని ఆయన కొనియాడారు, కుల వివక్షకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని అలాంటి మహనీయురాలు బాటలో సమాజ సేవలో నేటి తరం ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నర్సింలు సింగారం మాజీ సర్పంచ్ మల్లేశం తిమ్మాపురం ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వరద బాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాజకుమార్ మహేందర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు,

# అంబేద్కర్ చైతన్య యూత్ ఆధ్వర్యంలో


### ధీరవనిత సావిత్రిబాయి పూలే వర్ధంతి



**- ఆమె చిత్రపటానికి రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, పూలమాలలేసి నివాళులు అర్పించారు...**

**ఎల్లారెడ్డిపేట మార్చి:10 (మన వార్తా ప్రతినిధి)** ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, మరియు పొన్నాల వెంకట్ రెడ్డి, పాలకవర్గం ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి కార్యక్రమం జరుపుకోవడం జరిగింది కార్యక్రమంలో అంబేద్కర్ చైతన్య యూత్ సభ్యులు, మరియు ఇట్టి కార్యక్రమంలో,సామెల్,బాలు,ప్రైమరీ స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

## కంచెట్టి మరణం తీరని లోటు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ఆర్ సి రిపోర్టర్ పి. సుధాకర్ ( మన వార్త) మార్చి 10** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ మరణం తీరని లోటని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని గుర్తుచేశారు.గంగాధర్ తో వ్యక్తిగతంగా తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే భావోద్వేగానికి లోనయ్యారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కంచెట్టి గంగాధర్ మంగళవారం ఉదయం పరమపదించారు. ఆయన అంత్యక్రియలు డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో మంగళవారం (నేడు) సాయంత్రం 4గం.లకు నిర్వహించనుండగా,సాయంత్రం 3:30గం.లకు ఎమ్మెల్యే స్థానిక కంచెట్టి దాబా వద్దకు చేరుకోనున్నారు.అనంతరం నిర్వహించే అంత్యక్రియల్లో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొననున్నారు.

## రైతుల కోసం ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధం...

**చిన్న శంకరంపేట మార్చి 10 ( మన వార్త ప్రతినిధి)** రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని బిజెపి మండల అధ్యక్షులు పోగుల రాజు డిమాండ్ చేశారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు రాజు



ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే ఖాతాలో జమ చేయాలని తహసిల్దార్ మాలతికి వినతి పత్రాన్ని అందజేశారు, తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రాజు, కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు మల్లారెడ్డి జిల్లా నాయకులు లింగం గౌడ్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన రెండు సంవత్సరాల నుండి ఇప్పటివరకు మూడు రైతు భరోసా డబ్బులను రైతులకు ఇవ్వలేదని, రైతులు తమ పొలాల వద్ద వరి నాట్లు వేసి చాలా రోజులు అవుతుందని పంట కలుపుకు వచ్చిన రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు, రైతుబంధు నిధులను కూడా సోషల్ మీడియాలో చూస్తుంటే కేరళ రాష్ట్రానికి తెలంగాణ రైతుల డబ్బులు కాంగ్రెస్ పార్టీ తరలిస్తున్నట్లు వస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడం జరుగుతుందని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధమని వారు డిమాండ్ చేశారు, అవసరమైతే రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన రైతులకు డబ్బులు ఇప్పించే వరకు ఊరుకునేది లేదని వారు తెలిపారు, ఇన్చార్జి మంత్రి స్పందించి ప్రభుత్వం పై బత్తిని తెచ్చి రైతు భరోసా డబ్బులు విడుదల చేసే విధంగా కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాజు, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ గౌడ్, జిల్లా నాయకులు లింగం గౌడ్, మండల కార్యదర్శి దశరథ్, నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రానికి 9:30 గంటల లోగా విద్యార్థులు చేరుకోవాలి



**-ఐదు నిమిషాల ఆలస్యమైన అనుమతించరు అని విద్యాధికారి కృష్ణ హరి అన్నారు...**

**ఎల్లారెడ్డిపేట మార్చి :10 (మన వార్తా ప్రతినిధి )**ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏ, బి రెండు పరీక్ష కేంద్రాల ఏర్పాటు పదో తరగతి పరీక్ష రాస్తున్న 557 మంది విద్యార్థులు ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ బి రెండు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరి ప్రకటించారు,ఎల్లారెడ్డిపేట మండలంలోని 10 ప్రభుత్వ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు చెందిన 557 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజర్ కానున్నట్లు ఆయన తెలిపారు ఈనెల 14వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షల సమయాన్ని కేటాయించినట్లు విద్యార్థులు పరీక్షల కేంద్రానికి 9:30 గంటలలోగా చేరుకోవాలని ఐదు నిమిషాల ఆలస్యమైన అనుమతిలేదన్నారు, పదవ తరగతి ఏ సెంటర్ సూపరింటెండెంట్ గా రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్గా రాజేశ్వరి బి సెంటర్ సూపరింటెండెంట్ గా ఏ రవీందర్ రెడ్డి డిపార్ట్మెంట్ ఆఫీసర్గా పి వెంకట్రాంరెడ్డి ని రెండు పదో తరగతి పరీక్ష కేంద్రాల కు 28 మందిని ఇన్విజి లెటర్లుగా నియమించినట్లు ఆయన చెప్పారు, అల్మాస్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు వీర్నపల్లి పదోతరగతి పరీక్షల కేంద్రంలో పరీక్షలు రాయవలసి ఉంటుందన్నారు

## సామాజిక సంస్కరణల మార్గదర్శి మాత సావిత్రిబాయి పూలే ఆలోచనలు స్ఫూర్తిదాయకము

**-సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ (మన వార్త) మార్చి 10**సామాజిక సంస్కరణలకు వెలుగునిచ్చిన మార్గదర్శి, మహిళల విద్యకు



మార్గం చూపి సమాజంలో సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే ఆలోచనలు స్ఫూర్తిదాయకమని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు.భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త, రచయిత్రి. క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు మహిళలు, అణగారిన వర్గాలు విద్య ద్వారా అభివృద్ధి సాధించాలని ఆమె చేసిన ప్రయత్నాలు సమాజంలో చైతన్యాన్ని కలిగించాయని తెలిపారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి,కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిన ఆదర్శమూర్తి మాత సావిత్రిబాయి పూలే అని అన్నారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి ఆ దంపతుల సమష్టపోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వివక్షలకు తావులేని సమానత్వ భావన పెంపొందాలని, సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆమె స్ఫూర్తితో విద్యా అభివృద్ధి, మహిళా సాధికారత సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన 99 రోజుల కార్యచరణ




**నిజామాబాద్ జిల్లా ఆర్ సి రిపోర్టర్ పి.సుధాకర్( మన వార్త) మార్చి 10** ఆర్మూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కే రన్ కార్యక్రమంలో ఆర్మూర్ యువజన కాంగ్రెస్ నాయకులు,19వ వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ద్వారా 99 రోజుల కార్యాచరణతో ఆర్మూర్ పట్టణాన్ని అత్యంత సుందరంగా మారుస్తామని దానిలో భాగంగా ఈరోజు నిర్వహించిన 2కే రన్ కార్యక్రమం ఎంతో ఉత్సాహాన్ని,ఉత్తేజాన్ని కలిగించిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్, చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ లు,విద్యార్థులు,పోలీసు వారు,ఆర్మూర్ పట్టణ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**-విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్ అశోక్ రెడ్డి...**

**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...**

**రాయపోల్ మార్చి 10 (మన వార్త):**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామ సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో పాఠశాలకు ప్రహరీ గోడ లేదని. ప్రస్తుతం పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడంతో సమస్యకు పరిష్కారం లభించిందని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా బోధనపై దృష్టి పెట్టాలని. చిన్న పాఠశాల అయినప్పటికీ చదువులో మండలంలో ముందుండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పరిసరల పరిశుభ్రతపై గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు పంచాయతీ సిబ్బందితో మొక్కలను పెంచే నర్సరీని పరిశీలించి వివిధ రకాల మొక్కలను పెంచాలని వచ్చే వర్షాకాలంలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తుల సహకారంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సమిష్టి సహకారంతో తిమ్మక్కపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

# గౌడ ప్రజాప్రతినిధుల సన్మానం..

**-ఐక్యతతో ముందుకు సాగాలని నాయకుల పిలుపు..**

**ఇల్లంతకుంట,మార్చి 10 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీమాతా అన్నపూర్ణ



ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్,కొయ్యడ రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకూరి గోవర్ధన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ,సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలని సూచించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాలువాలు,పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల విజయ్,ఓల్లాల రజిత వెంకటేష్,మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,ఉప సర్పంచ,గడ్డమీది పరుశురాం,అనగోని అభిలాష్ గౌడ్,ముత్యం బాల గౌడ్,బండారి నరేష్,నాయకులు ముత్యం అమర్,గౌడ్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,కొయ్యడ భాస్కర్,దేవేందర్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్,నాయిని తిరుపతి గౌడ్,బొంగోని రాజు గౌడ్,గుండా రవి,కొమిరె లక్ష్మణ్ గౌడ్,వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు,మండల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసేందుకే క్యాంపు కార్యాలయం ఏర్పాటు....



**–మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు...**

**రామాయంపేట మార్చి 10 ( మన వార్త ప్రతినిధి )** ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా నియోజకవర్గంలో ఇప్పటివరకు 2800 బోర్లు వేయించినట్టు మెదక్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అన్నారు, మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాంపేట రామాయంపేట మండల కేంద్ర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రామాయపేట మండల కేంద్రంలో క్యాంప్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య తెల్ల ఎత్తకుండా బోర్లు వేయించి తన సొంత డబ్బులతో గ్రామానికి రెండు మోటార్లు ఇప్పించడం జరుగుతుందని అన్నారు, ప్రజలకు క్యాంపు కార్యాలయం ద్వారా సేవా కార్యక్రమాలు చేపడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఈ మండలాల ప్రజలు సద్వినిగం చేసుకోవాలని ఆయన కోరారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన షాంపు కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు, రామాయంపేట మున్సిపాలిటీ ఎక్కువ నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, నిజాంపేట రామయంపేట మండలం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆరోగ్యకరమైన ఆసుపత్రిలో సమస్యలు ఉంటే ఎల్ఓసి అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రావలసిన బిల్లులు ఉంటే క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రామయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ నవనీత గణేష్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, నిజాంపేట మాజీ ఎంపీపీ సిద్దిరాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,దేమే యాదగిరి, అమర్సేనారెడ్డి, రాజు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రెండు మండలాలకు చెందిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జబర్దస్త్ టీంలో ఎంపికైన ములంగూర్ వాసి పూదరి ప్రసాద్



**–సన్మానించిన సర్పంచ్: పూదరి రాజు...**

**శంకరపట్నం:మార్చి10(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం ములంగూర్ గ్రామానికి చెందిన పూదరి ప్రసాద్. ఈటీవీ జబర్దస్త్ టీం లో ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్తులే కాకుండా మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.పూదరి మధునమ్మ- కనుకయ్య దంపతులకు చిన్న కుమారుడైన పూదరి ప్రసాద్ అంచెలంచెలుగా ఎదిగి ఈటీవీ జబర్దస్త్ టీంలో ఎన్నికైనారు.యూట్యూబ్ ఛానల్స్ లో షార్ట్ ఫిలిమ్స్ లో నటిస్తూ ఈటీవీ జబర్దస్త్ టీం లో నటిస్తున్నాడు.ప్రస్తుతం కరీంనగర్ కమల్ సింగ్ టీం లో నటించారు.ఈ మేరకు గ్రామ సర్పంచ్ పూదరి రాజు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాలెపు తిరుపతి,ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు గుల్ల పాపయ్య తదితరులు శాలువాతో సన్మానం చేశారు.పూదరి ప్రసాద్ మాట్లాడుతూ.. జబర్దస్త్ టీంలో సెలెక్ట్ అవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ములంగూర్ గ్రామంలో పుట్టడం నాకు ఎంతో గర్వకారణం అనిపిస్తుందని ఆయన తెలిపారు.తాను పేదరికంలో పుట్టినప్పటికీ తనకు నటన అంటే బాగా ఇష్టమని చెప్పారు.ఈ గ్రామస్తులు చేసిన రుణాన్ని తీర్చుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.ఈటీవీ జబర్దస్త్ లో అవకాశం కలగడం ఎంతో సంతోషం కలిగిస్తుందని పేర్కొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**–పెండింగ్లో ఉన్న ఫైల్ ఉన్న వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ ప్రతిమాసింగ్ ....**

**చిన్న శంకరంపేట మార్చి 10 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, కార్యాలయం లో భూ భారతికి సంబంధించిన ఫైల్లను ఆమె పరిశీలించారు, కార్యాలయం లో రికార్డులను భద్రపరిచే గదిని పరిశీలించి పలు సూచనలు సలహాలు తెలియచేశారు, కార్యాలయం నుండి అందచేస్తున్న కుల, ఆదాయ, స్థానిక ధ్రువీకరణ పత్రాలను అందచేస్తున్న విషయాలను స్థానిక తహసీల్దార్ మాలతిని అడిగి తెలుసుకున్నారు, శిథిలావసరం ఉన్న కార్యాలయాన్ని మరమ్మతుల కోసం నివేదిక పంపించాలని సూచించారు, విధులలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ సూచించారు, అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి వారిని పలు జంతువులు పండ్ల బొమ్మలు చూపిస్తూ వాటి పేర్లను అడిగి తెలుసుకున్నారు, చిన్నారులు కలెక్టర్ అడిగిన వాటికి సమాధానం చెప్పడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు, అనంతరం ఓటర్ నమోదు విషయాలను బూతు లెవల్ ఆఫీసర్ నాగరాని ని ఓటర్ నమోదు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు, తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ఫైల్ అంద్ వెంటనే పరిష్కరించాలని ఆమె తాసిల్దార్ సూచించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగం మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెండింగ్లో ఉన్న ఫైల్ అన్నిటిని కూడా పరిశీలించడం జరిగిందని పెండింగ్లో ఉన్న ఫైల్ వెంటనే పరిష్కరించి సరిచేయాలని ఆమె తెలిపారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యాలయాల ఆవరణలో అంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, విధులలో లో నిర్లక్ష్యం చేయకూడదని చిన్న చిన్న లోపాలు ఉన్నాయని వాటిని వెంటనే సరి చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, వినయ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిర లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం



**–కీ!!శే!!కుంబాల లింగారెడ్డి గారి జ్ఞాపకార్థం...**

**ఎల్లారెడ్డి పేట మార్చి 10 : (మన వార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కీ!!శే!!కుంబాల లింగారెడ్డి గారి జ్ఞాపకార్థం అతని కుమారుడైన కుంబాల సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం ప్రారంభోత్సవం చేశారు, ఈ క్రికెట్ టోర్నమెంట్ లో జిల్లా నలుమూలల నుండి సుమారు 80 టీములు ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్నాయి ఈ సందర్భంగా టవర్నమెంట్ నిర్వాహకులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విన్నర్ ప్రైస్ 20వేల రూపాయలు రన్నర్ ప్రైస్ పదివేల రూపాయలు గా నిర్ణయించామన్నారు ఈ కార్యక్రమంలో మన గ్రామ పాలక వర్గం ప్రజాప్రతినిధులు క్రికెట్ అభిమానులు యూత్ సభ్యులు అందరూ ఇట్టి టోర్నమెంట్ ను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, క్రికెట్ టోర్నమెంట్ లో ఆడుతున్నటువంటి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ జట్లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినటువంటి కుంభాల సుధాకర్ రెడ్డి గారికి క్రికెట్ ఆడుతున్నటువంటి క్రీడాకారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు,

## పక్కగా భూ హక్కులకోసం రీసర్వే...




**–జిల్లా అదనపు కలెక్టర్ నగేష్...**

**రామాయంపేట మార్చి 10( మన వార్త ప్రతినిధి )** పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ 100 సంవత్సరాల పూర్వం నిజాం ప్రభుత్వం 35 నుంచి 40 సంవత్సరాల మధ్య కష్టపడి పనిచేసి భూమి నక్ష ను రూపొందించడం జరిగిందన్నారు. అప్పటినుంచి కొన్ని గ్రామాల్లో భూనక్షల్లో సమస్యల తలెత్తయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతుందన్నారు. భూమి ప్రతి రైతుకు ఒక సెంటిమెంట్ అని , భూమికోసం రైతులు పరితపిస్తూఉంటారన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు. జిల్లాలో 24 గ్రామాల్లో భూ రిసర్వే ను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్థామన్నారు. భూ రిసర్వే అనంతరం విదేశాల్లో ఉన్న వాళ్ళు సైతం పక్కగా వారి భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, ఎ .డి ల్యాండ్ సర్వే కిషన్, డి.పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తహసిల్దార్ రజనీ, గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లె గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్రాల రాజయ్య...

**–నియామక పత్రం అందజేసిన మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి...**

**ఇల్లంతకుంట,మార్చి 10 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా



గుర్రాల రాజయ్య నియమితులయ్యారు.మంగళవారం మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుర్రాల రాజయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పెద్దలు,నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లె గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు,ఉప సర్పంచ్ గొర్ల కమలాకర్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ మూడపల్లి చందు,జిల్లా యాదవ సంఘం నాయకుడు నూనె శ్రీనివాస్ యాదవ్,కోలుపుల సందీప్,పెద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా బాల వికాస వాటర్ ప్లాంట్



**–లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలేసి...**

**–తాగునీటికి తిప్పలు...**

**శంకరపట్నం:మార్చి10(మనవార్త ప్రతినిధి)**గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన బాల వికాస వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది.శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో ఆగస్టు 2013 లో బాల వికాస వాటర్ ప్లాంటును గ్రామ ప్రజల సమన్వయంతో ఏర్పాటు చేశారు.నాటి నుంచి కొంత కాలం వాడుకలో ఉన్న బాలవికాస వాటర్ ప్లాంట్లు కాలక్రమేణా నిరుపయోగంగా మారింది.గ్రామ ప్రజలకు శుద్ధిజలం కరువైంది.బాలవికాస యజమాన్యానికి,వాటర్ ప్లాంట్ నిర్వాహలకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వేసవికాలం దృష్ట్యా పక్క గ్రామం నుండి ఒక్కొక్క వాటర్ క్యాన్ కి రూ. 20 ఖర్చు చేయాల్సి వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు.ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాలవికాస అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్లాంటును వాడుకలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గాలికుంటు వ్యాధి పశు వైద్యం సద్వినియోగం చేసుకోవాలి



**–మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం...**

**మధిర మార్చి10( మన వార్త):**జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామం నందు అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు.మధిర పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ పండరి బాబు అసిస్టెంట్ డైరెక్టర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత రామనాథం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారి సహాయంతో ప్రతి ఆరు నెలలకు చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశుసంపదను సంరక్షించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు పశు వైద్యులు మాట్లాడుతూ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు మండలంలో ఈనెల 10వ తారీఖు నుండి ఏప్రిల్ 9వ తారీకు వరకు అన్ని గ్రామాలలో ప్రతి నాలుగు నెలలు నిండిన పశువులకు టీకాలు వేయించాలని టీకాలు వేయించిన పశువుల ఆధార్ నెంబర్ గుర్తింపు ట్యాగ్ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని టీకాలు వేయించిన తర్వాత ఫోన్లో ఓటీపీ ద్వారా నమోదు చేయించి సహకరించగలరని కోరినారు. గాలికుంటు వ్యాధి అంటువ్యాధి వైరస్ వలన సోకుతుంది ఈ వ్యాధి వలన మరణశాతం తక్కువ అయినప్పటికీ పశువులలో ఉత్పాతకశక్తి పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటుపడుతుంది ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల కంటే సంకరజాతి పశులలో ఎక్కువగా వస్తుంది. ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది ఈ వ్యాధి లక్షణాలు శరీర ఉష్ణోగ్రత పెరిగి, నీరసించి, నోరు గిట్టల మధ్య బొబ్బలు, ఏర్పడి చితికి పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన పశువులను మేత నీరు తీసుకోవు నోటి నుండి చొంగ కారుతూ పాల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టం చేకూరుస్తుంది కావున రైతు తన పశువులకు టీకాలు వేయించాలని కోరినారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది లక్ష్మణరావు , శశిరేఖ కొండలరావు,కిరణ్,జనతరాణి, యాస్మిన్, సహాయ సిబ్బంది జానీబీ, కరీమాన్, సాయి చంద్రిక, అరుణ్, వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు కృష్ణ, వలరాజు, సురేష్, మురళి, బోసు, గోవిందు, పుల్లారావు అప్పారావు, మరియు రైతులు పాల్గొన్నారు.

## లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మెగా వైద్య శిబిరం




**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 10** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు ముఖ్యఅతిథిగా లింగన్నపేట గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లం ఉప సర్పంచ్ అబ్రవేణి నరసింహులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ రకాల డాక్టర్లు ఆర్థో గైనిక్ ఆప్తాం పీడియాట్రిక్ డెంటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ మొత్తం 335 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు 126 మందిని పెద్ద ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగన్నపేట వైద్యాధికారి డాక్టర్ అభినయ్ ఎమ్మార్వో మారుతి రెడ్డి సిహెచ్ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు


## ప్రతిభా గలవిద్యార్థులకు నగదు పురస్కారాలు

**–ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణశ్రీ...**

**మధిర మార్చి 10( మన వార్త):** గడ్డమణుగు నరసింహారావు, కమలమ్మల జ్ఞాపకార్థం మాటూరు ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న వేముల సిరిచందన, ముదిగొండ తేజశ్రీ, శీలం విష్ణుప్రియ, చిలువేరు జయశ్రీ, మేడిశెట్టి భవాని లకు నగదు బహుమతులు అందించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రిటైర్డ్ ఎంపీడీవో, మధిర టీవీఎం పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషి అభివృద్ధికి విద్య పునాది అని, విద్యతోనే సంస్కారం అలవడుతుందని, తన సంపాదనపై తాను జీవించడమే కాకుండా సమాజానికి సేవచేసే అవకాశం దొరుకుతుందని తద్వారా సమాజంలో తగిన గుర్తింపు దొరుకుతుందని, విద్య పట్ల ఏమాత్రం అశ్రద్ధ తగదని ఉద్బోధించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఆనందం వ్యక్తం చేసి, వారిని చక్కగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. తదుపరి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న చిన్నారులు కష్టపడి చదివి పాఠశాలకు మీ తల్లీతండ్రులకు మంచిపేరు తీసుకొని రావాలని కోరుతూ శుభాకాంక్షలుతెలియజేసారు. అనంతరం జి ఎస్ రావు, అరుణ దంపతులు అందించిన క్యాష్ అవార్డ్స్ 10వేల రూపాయలు మెరిట్ విద్యార్థులకు అందించడం జరిగింది. కీ.శే.మాటూరు గోపాలరావు రచించిన "నాగార్జున సాగర్"లి అనే ఆంగ్ల పుస్తకాన్ని పాఠశాల గ్రంధాలయానికి అందించడం జరిగింది. ప్రముఖ నవలా రచయిత ఎర్రంశెట్టి సాయి, రమాదేవి దంపతులు 40 జామెంట్రీ బాక్స్ లను 8వ తరగతి విద్యార్థులకు అందించడంతో పాటు, జి ఎస్ రావు,అరుణ దంపతులు పంపించిన మిఠాయిలను పాఠశాల విద్యార్థులందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవరపు నాగేశ్వరరావు పాఠశాల విద్యార్థులందరికి 100 పెన్నులు, పాఠశాల గ్రంధాలయానికి అందించడం జరిగింది. ఐసీడీఎస్ – సీడీపీఓ కృష్ణశ్రీ, పాఠశాల ఉపాధ్యాయినులు చౌడవరపు సునీత,ఊటుకూరి రామరత్నం లను శాలువాలతో ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు చేతులమీదుగా ఘనంగా సత్కరించనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులకు జనని ఫౌండేషన్ అండగా ఉంటుంది



**కల్వకుర్తి. మార్చి10 మన వార్తా ప్రతినిధి** మాడుగుల మండలం కలకొండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ పదవ తరగతి ఎగ్జామ్స్ కోసం మంచిగా చదువుకొని మంచిగా ఎగ్జామ్ రాసి ఎక్కువ మార్కులు సాధించాలని కలకొండ గ్రామానికి మంచి పేరు తేవాలని జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకట గౌడ్ విద్యార్థులను కోరడం జరిగింది. ఎగ్జామ్ కోసం కావాల్సివి. ప్యాడు రెండు పెన్నులు స్కేలు. కంపాస్ బాక్స్. జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది.. స్కూల్ తరఫున అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం తన జనని ఫౌండేషన్ అండగా ఉండి ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల వెంకటయ్య. ఎండి రైమ్. బచ్చమోని మల్లేష్. తాండ మల్లేష్. పులి రాములు. మంగలి నారయ్య. నక్కరికంటి యాదయ్య. ఎండి హుజూర్. సింగం రాము. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## మిలియన్ మార్చ్ డే సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు




**–తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రాంరెడ్డి...**

**రాయపోల్ మార్చి 10 మన వార్త** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన 10 మార్చి 2011 మిలియన్ మార్చ్ ను స్మరించుకుంటూ గ్రేట్ మిలియన్ మార్చ్ డే సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాల సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమాకరుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రాంరెడ్డి, ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి అన్నారు. మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల హామీలను అమలు చేయాలని టియు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో గన్ పార్క్ మిలియన్ మార్చ్ దేకు రాయపోల్ నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు తొలి, మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు. తెలంగాణ సాధనలో భాగంగా జరిగిన మిలియన్ మార్చ్ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు తిప్పిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మరువకుండా తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. 1969లో 369 మంది, మలిదశ ఉద్యమంలో 1200 మంది అమరవీరులు ప్రాణ త్యాగం చేశారని వారితో పాటు ఎంతోమంది ఉద్యమకారుడు నాటి దెబ్బలు తిని జైలుకు వెళ్లి కేసులు భరించి రాష్ట్ర సాధనలో కీలక పత్ర పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నో హామీలను ఇచ్చిందని వాటిని అమలు చేయడంలో కాలయాపన చేస్తుందన్నారు. ఇటీవల హైకోర్టు కూడా స్పందించి ఉద్యమకారుల హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో టియుజెఏసీ రాష్ట్ర నాయకులు కందుల ధనలక్ష్మి, మహమ్మద్ సుల్తాన ఉమర్, బంగారెడ్డి బాల్ లక్ష్మి, పుట్ట రాజు, మహమ్మద్ ఉమర్, జిల్లా నాయకులు మిట్టపల్లి స్వరూప, చెన్నోజి సుదర్శన్, కృష్ణ గౌడ్, ధనలక్ష్మి, పంబాల చిత్తార, మహమ్మద్ ఇషాక్, మహమ్మద్ అక్బర్, బాబాయి, ఎల్లమ్మ, లక్ష్మి,ఎల్లవ్వ, సాయమ్మ, భూదమ్మ, యాదమ్మ , ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి,ప్రగతి వైపు అడుగులు వేస్తుంది



**కల్వకుర్తి.మార్చి 10 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండల కేంద్రంలో గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను ప్రారంభించిన, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు. త్వరలోనేతలకొండపల్లి మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తున్నాను అని అన్నారు. మండలానికి రెండు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరు చేయిస్తున్నాను అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటేపరిశుభ్రత ,ఆరోగ్యం,యువత, క్రీడలు విద్య ,పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం,మహిళలు ,పర్యావరణం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రగతి వైపుఅడుగులువేస్తుందనిఅన్నారు. మండలంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేడ్ పాఠశాలపనులనుపరిశీలించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్వో, ఎమ్మార్వో ఎంపీడీవో డాక్టర్లు సైదమ్మ, స్నేహ, స్థానిక సర్పంచులు జనుకుంట చంద్రశేఖర్ కటికల శేఖర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు సి వెంకట్ రెడ్డి, ఎండి అజీమ్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ వైస్ ఎంపీపీ ఎం శ్రీనివాస్ రెడ్డి, , మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, బండి రఘుపతి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్ద చెన్నకేశవులు, నాయకులు డేవిడ్, రేణు రెడ్డి,రాజా శేఖర్,పోల శ్రీను, పి అశోక్ బాబు, బి నర్సింలు అజీజ్, నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, యువ నాయకులు సభవత్ రాజేందర్ నాయక్, పవన్ వాల్మీకి,టి. ప్రదీప్ రెడ్డి, పుల్జల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5 వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ లకు సన్మానం



**వేములవాడ మార్చి 10 ( మన వార్త ప్రతినిధి)**వేములవాడ పట్టణంలో మున్సిపల్ 5 వ వార్డు నాంపల్లి లో ముదిరాజ్ సంఘం కుల సభ్యుల ఆధ్వర్యంలో నూతన ఎన్నికైన కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ను శాలువ తో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొజ్జ మల్లయ్య చింతకింద నర్సయ్య మరియు సంఘం సభ్యులు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు

## పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా ఏర్పాటు చేయండి




**–తహసిల్దార్ రవీందర్ రావు...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 10** సిరికొండ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ సిరికొండలో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను తహసీల్దార్ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, పరీక్షలు నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచనలు చేశారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు 14-03-2026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. మరియు సిరికొండలో ఉన్న ప్రతిమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు అక్కడ ఉన్న రోగులకు కరెక్ట్ గా అన్ని విధాలుగా చూసుకోవాలని తెలిపారు అక్కడ అన్ని పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూసుకోవాలని అన్నారు.

## హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..





**జమ్మికుంట/ హుజూరాబాద్,మార్చి 10( మన వార్త ప్రతినిధి):**హుజూరాబాద్ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి తామంతా కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజున హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొన్నం, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్గ మధ్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాజేశ్వర్ రావు,జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కొన్నేళ్ళ నుండి హుజురాబాద్ ప్రాంతంతో మంచి సంబంధాలు కలిగిన పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి పెద్దన్న పాత్ర పోషించాలని ఎంపీగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,అటు హుస్నాబాద్ ఇటు హుజురాబాద్ ను రెండు కళ్లతో చూస్తూ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. డిసీసీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హయంలో హుజురాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేశామని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ లో పార్టీలకు అతీతంగా హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సొంతం చేసుకుంటుందని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ హుజురాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ సహకరిస్తామని తన మాటగా ప్రత్యేకంగా చెప్పారని,ఎన్నికల వరకే రాజకీయాలని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం 300 కోట్ల ప్రతిపాదనలు ఇచ్చారని,ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తామని,మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం దోహదం చేస్తోందని అన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఒక్కో హామీని నెరవేరుస్తున్నాం అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,పర్యావరణం పచ్చదనంగా ఉంటేనే మానవ మనుగడ బాగుంటుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపులను ప్రభుత్వం పక్షాన ఏర్పాటు చేస్తున్నామని,ప్రజలంతా అన్ని రకాల టెస్టులు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని అన్నారు. వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్,మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సయ్యద్,మున్సిపల్ అధికారులు,30 వార్డుల కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చాలి



**రాజన్న సిరిసిల్ల మార్చి 10 ( మన వార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు, అలాగే పై చదువుల్లో కూడా భారత రాజ్యాంగాన్ని ప్రత్యేక సబ్జెక్టుగా పాఠ్యాంశాలలో చేర్చాలని జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం మరియు విశ్వజన కళామండలి విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ప్రారంభించిన పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం రథయాత్ర 13వ జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న కెవిపిఎస్, బహుజన సేన మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు రథయాత్ర బృందాన్ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చి ప్రజలందరికీ రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించి తమ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ పరిశీలిస్తామని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమాండర్ మాస్టర్ జి, రాజ్యాంగం అంజన్న, జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్తేరు రాణి, సలహాదారులు వై. అలెగ్జాండర్ ప్రభు, బాలస్వామి, ఉపాధ్యక్షురాలు యాదక్క, రాబర్ట్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బహుజన సేన వ్యవస్థాపకులు జింక శ్రీధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలు అయినా పిల్లలకు అండగా భవిష్యత్తుకు భరోసా కల్పించిన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్



**కల్వకుర్తి. మార్చి 10 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండలం గానుగు మరల తండా గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ అమర్ సింగ్ నాయక్ ఆకస్మిక మరణం రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణసాయంగా 5000 రూపాయలు స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ అమర్ సింగ్ కుటుంబానికి 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది. కడ్తాల్ మండల కేంద్రంలో తుప్పరి వెంకటేష్ అకస్మిక మరణం రెండు సంవత్సరాల క్రితం అతని భార్య కూడా చనిపోవడం జరిగింది. ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని విషయం తెలుసుకున్న వెంటనే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్టు ద్వారా 5000 వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. తుప్పరి వెంకటేష్ ఇద్దరి పిల్లలకు అండగా పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ నేనున్నాను అంటూ ధైర్యం చెప్పి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పిల్లలు చదివినంత కాలం తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ వార్డు సభ్యులు శీను నాయక్ నాయకులు కిషన్ వెంకటేష్ అంజి కృష్ణ శ్రీకాంత్ మురళి మల్లేష్ రాజు నరేష్ రవి సక్రు భాస్కర్ గోపియా మహేష్ శీను శేఖర్ శ్రీశైలం రాజు జానియా దశరథ్ చందర్ లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని సిఎండి కి వినతి పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 10 (మన వార్తా ప్రతినిధి)**సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య సామర్థ్యాన్ని ఫిట్నెస్ అంచనా వేయడానికి నిర్వహించే కార్పొరేట్ మెడికల్ బోర్డ్ సీఎంబి సమావేశాలు మార్చి 2025 వరకు క్రమం తప్పకుండా జరిగాయి. ఆ తర్వాత, గత బోర్డుల ద్వారా హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేయబడిన ఉద్యోగుల కోసం మాత్రమే జూలై 2025లో ఒక ప్రత్యేక బోర్డు నిర్వహించబడింది.అనంతరం, సిక్ రోల్స్‌లో (సిక్ రోల్స్) ఉన్న ఉద్యోగుల కోసం నవంబర్ 2025లో మరొక మెడికల్ బోర్డును నిర్వహించారు. అయితే, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి మెడికల్ బోర్డు నిర్వహించబడలేదు. ఈ నేపథ్యంలో, ఈ క్రింది అంశాలను మీ పరిశీలన కోసం సమర్పిస్తున్నాము:సిఎం బి నిర్ణయాల సమీక్ష: కార్పొరేట్ మెడికల్ బోర్డు మూల్యాంకన ప్రక్రియను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది. తీవ్రమైన గుండె జబ్బులు, నరాల వ్యాధులు, కిడ్నీ సమస్యలు శారీరక వైకల్యంతో బాధపడుతున్న ఉద్యోగులను కూడా పలు సందర్భాల్లో విధులకు అర్హులుగా (ఫిట్) ప్రకటించడం గమనించబడింది. ఇటువంటి ఉద్యోగులను విధుల్లో చేర్చుకోవడం వారి భద్రతకే కాకుండా ఇతరుల భద్రతకు కూడా ముప్పు కలిగించవచ్చు. కావున, జూలై నవంబర్ 2025 బోర్డులలో 'ఫిట్' అని ప్రకటించబడిన వారికి పునఃవైద్య పరీక్షలు రీ– మెడికల్ ఎడమినేషన్) నిర్వహించాలి. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదు. సీఎం బి నిర్వహణ కాలపరిమితి: గతంలో ఉన్న పద్ధతి ప్రకారం, కార్పొరేట్ మెడికల్ బోర్డును ప్రతి నెలా (మంత్లీ బసిస్) నిర్వహించాలి.కారుణ్య నియామకాలు: మరణించిన లేదా వైద్యపరంగా అనర్హత పొందిన (మేదికల్లీ ఇన్వలిడటెడ్) ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల ప్రక్రియ అక్టోబర్ 2025 నుండి నిలిచిపోయింది. కంపెనీ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను తక్షణమే పునఃప్రారంభించాలి.కావున, పైన పేర్కొన్న సమస్యలను పరిశీలించి, వాటిని త్వరగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు.

## నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి

**–ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి..**
**–రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి...**
**–కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**–ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి –10 (మన వార్త )**ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ కాలనీ అంగన్వాడిలో పౌష్టికాహారం పంపిణీ..



**జమ్మికుంట, మార్చి 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని 27వ వార్డు కృష్ణ కాలనీ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు, పౌష్టికాహారం, చిన్న పిల్లలకు బాలామృతం అందించారు.అలాగే పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం బట్టల పంపిణీ చిన్న పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్, అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, కెవికె ప్రశాంత్, అంగన్వాడీ టీచర్స్ వినయశ్రీ, మల్లికా, ఆర్పీలు మంజుల,సంధ్య ఆశ వర్కర్స్ స్వప్న, సరిత, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## పడకల్ గ్రామ అభివృద్ధికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ

**కల్వకుర్తి మార్చ్ 10.మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో, గ్రామంలోని డ్రైనేజీలు పరిశుభ్రంగా చేసే కార్యక్రమం నిర్వహించి బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్, చేయడం జరిగింది. ఈ సందర్భంగా పడకల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పడకల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామాన్ని అన్ని గ్రామాల్లో కెల్లా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకెళ్తానని పడకల్ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని వెంటనే అట్టి సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లి త్వరథగతిన అట్టి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోక్కూరి ప్రభాకర్ రెడ్డి. గ్రామ ఉపసర్పంచ్ జీనుకుంట్ల రాఘవేందర్ గౌడ్, సెక్రెటరీ కుమార్, వార్డు సభ్యులు జోగు విజయ్, జిల్లెల్ల సువాసిని,లట్టుపల్లి వసంత రంగారెడ్డి , అబ్దుల్ వహీద్, రాధిక రమేష్, బండ గళ్ళ చందు, చెవిటి విమలమ్మ, జనిగేనరసింహ, చెవిటి విజయకుమార్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## జ్యోతిబాపూలే మైదానంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**కరీంనగర్,మార్చి 10( మన వార్త ప్రతినిధి):** సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే మైదానంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరాల జ్యోతి నరేందర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురామ్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజికరాలు , స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిని రచయిత్రి ఆమె జయంతిని వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని , ఈ జ్యోతిబాపూలే మైదానంలో ఆదిదంపతుల విగ్రహాలు ఏర్పాటుచేసి వచ్చే జయంతి వర్ధంతిలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ , బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గాజే ప్రజ్యోద్ , బిసి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు బియ్యని తిరుపతి , బీసీ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాసరాజు,వరాల నరేందర్ తో పాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలి..



**–చైర్ పర్సన్ స్వప్నా సదానందం...**

**జమ్మికుంట, మార్చి 10( మన వార్త ప్రతినిధి):**శ్రద్ధగా చదివి పదవతరగతి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం అన్నారు.మండలం వావిలాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పుస్తకాలు మార్కెట్ చైర్ పర్సన్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేసీ ఆల్ దా బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైచదువులకు తొలి మెట్టు పదవతరగతి అని చెప్పారు.శ్రద్ధగా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు,అధ్యాపకులకు,తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వేణుగోపాల్,మాజి ఎంపిటీసీ బొమ్మకంటి మహేంద్రా చారి,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మన తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలె వర్ధంతి



**కరీంనగర్, మార్చ్ 10,మన వార్త.**సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతిని మన తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా (MTMBA) వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ కొమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజ అభ్యున్నతికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి చేసిన కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం చీఫ్ జనరల్ సెక్రెటరీ శీలం శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ, గతంలో ఆడవారి పైన పురుషుల ఆధిపత్యం, కఠిన ఆంక్షలు ఉండేవి. గడప దాటి బయటకు రాకుండా, చదువుకోకుండా, స్వేచ్ఛగా మాట్లాడే హక్కువుండేది కాదు. వంటింటికి పరిమితంచేసి, భర్త కోరికలు తీర్చే సేవకురాలిగా చూసేవారు. భర్త చనిపోయిన ఆడవారు అక్షలతో కూడిన జీవితం గడిపేవారు. "సతీ సహగమనం" భర్త చనిపోతే ప్రాణంతో వున్న భార్యను చితిమంటల్లో వేసి కాల్చి చంపేసే రోజులవి. అలాంటి కఠిన ఆంక్షలు తో వున్న రోజుల్లో" సావిత్రి బాయ్ పూలె స్త్రీలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కేవలం "విద్యా" ద్వారా వస్తుందని స్త్రీలకు విద్యను నేర్పించి విద్యావంతులను చేసి అంతరిక్షం నుండి ఆటో రిక్షా వరకు స్వశక్తితో బ్రతికే విదంగా తయారు చేసారు . నేడు మన భారతదేశంలో స్త్రీలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా విద్యా వంతులుగా, ఆర్థిక, సామజిక, రాజకీయ, దేశ రక్షణ మిలిటరీ లో, గగన తలంలో, అంతరీక్షంలో, ప్రప్రంచ వ్యాప్తంగా విజయకేతనం ఎగుర వేస్తున్నారు.వీటికి కారణం మొదటి భారత దేశ గురువు "సావిత్రి బాయ్ పూలె అని తెలిపారు. సావిత్రి బాయ్ పూలె వర్ధంతిని జరుపుకునే సందర్భంగా వారి జ్ఞాపకార్తంగా "మన మహిళలను ఆడబిడ్డలను" గౌరవించాలని నిర్ణయించడం జరిగింది.అంతరిక్షంలో సైంటిస్టులుగా యుద్ధ విమానాల పైలట్లుగా న్యాయవ్యవస్థలో జడ్జీలుగా న్యాయవాదులు గా, ఉపాధ్యాయులను, వైద్యురాలు, రాజకీయ నాయకురాలు, ఇంజనీర్, విమానం పైలట్ గా, రైల్వే లోకో పైలట్, బస్సు డ్రైవర్లుగా, గుర్తింపు తెచ్చుకున్న మహిళలకు సావిత్రిబాయి పూలే జ్ఞపకాంగా (MTMBA) ఆడపడుచులకు, కుటుంబ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సరస్వతి శోభ, తాంధ్ర మీనా కుమారి, శీలం మంజుల, కీసర విజయ, బొట్ల వాణి, దొంత రమా, సమన్వయ కర్త రొడ్డ రవీందర్, చీఫ్ జనరల్ సెక్రెటరీ శీలం శ్రీనివాస్ రావ్ ,పాల్గొన్నారు.

## ఘనంగా 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**వేములవాడ మార్చి 10 (మన వార్త )**115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, మహిళలకు చీరల పంపిణీ మరియు ఘన సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఇదే వేదికపై భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎఈ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. మహిళా శక్తి లేనిదే సమాజ ప్రగతి సాధ్యం కాదని పేర్కొన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలతో పాటు క్రీడల్లోనూ మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న విధంగా మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును త్వరగా అమలులోకి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మహిళలకు నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు అందించినప్పుడే వారు దేశం గర్వపడే స్థాయికి చేరుకుంటారని వివరించారు. సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి మహిళా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మారం కుమార్, బీసీ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవంతి, మెరుగు జల, బూలక్ష్మి, కల్యాణి, జ్యోతి, శ్రీనిధి, చింతల కోటి రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్, కొణతాల తిరుపతి, తూమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీన స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వాలి



**రాజన్న సిరిసిల్ల,మార్చి-10 (మన వార్త )**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలిలో భాగంగా సర్పంచులు, మున్సిపల్ చైర్మన్, చైర్ పర్సన్, వార్డు సభ్యులకు ఈ నెల 12 వ తేదీన గురువారం శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ పాల్గొనగా.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగా నైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు కలెక్టర్లను అభినందించారు. విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడి నియంత్రణకు అవగాహన కల్పించామని తెలిపారు. అలాగే చందుర్తి, వేములవాడలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలిలో భాగంగా శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, పశు వైద్య, సంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, పంచాయతి అధికారి షర్ఫుద్దిన్, ట్రెజరీ అధికారి నవీన్ కుమార్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, వైద్యాధికారి రజిత, మిషన్ భగీరథ అధికారి అన్వర్, సెస్ ఎండీ బీ భిక్షపతి, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

## వార్డుల సందర్శన..




**జమ్మికుంట, మార్చి 10( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 6,7 21వ వార్డులను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ యండి ఆయాజ్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావేద్),సందర్శించారు. ఆయా వార్డులలో మురికి కాలువలోని బురదను తొలగించి, వార్డులను శుభ్రపరిచారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్,ఫిరోజ్, టీ పీ ఓ శ్రీధర్,శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్,ఏఈ వికాస్,శ్రీకాంత్ వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు..



**జమ్మికుంట, మార్చి 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంటలోని (బాలురు) ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో 10వ తరగతి విద్యార్థులతో 9వ తరగతి విద్యార్థులకు ఉన్న తీపి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. వీడ్కోలు సమావే సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాదం సురేష్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి దశ జీవితానికి ఒక కీలక మలుపు దశ అని విద్యార్థులకు తెలిపారు. ఈనెల 14వ తేది నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరై వంద శాతం ఉత్తీర్ణత కావాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠితలు తీసుకురావాలని సూచించారు. ముఖ్య అతిథులుగా జమ్మికుంట మండల విద్యా శాఖ అధికారి మంథని హేమలత హాజరై విద్యార్థులు అందరూ తాము ఎంచుకున్న రంగంలో ఆరితేరి తమ జీవితానికి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య తోనే సత్ప్రవర్తన అలవరుచుకొని జీవితాన్ని ఆనందమయంగా గడపాలని సూచించారు. తదనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో వీడ్కోలు సమావేశం ముగిసింది. ఈ వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రహారం ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా లోయెస్ట్ సీల్డు టెండర్ల ప్రకటన


దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ హనుమాన్ దేవాలయము
సీల్డు టెండర్ ప్రకటన
Executive Officer
SRI HANUMAN TEMPLE
AGRAHARAM Vill.Vemulawada Md
Dist.Rajanna Sircilla

**వేములవాడ, మార్చి -10 (,మన వార్త)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన అగ్రహారం శ్రీ జోడి ఆంజనేయస్వామి దేవాలయంలో ఏప్రిల్ 2న జరిగే హనుమాన్ జయంతి చిన్న జయంతి సందర్భంగా దేవాలయంలో జరిగే ఏర్పాట్ల కోసం దేవాలయ అధికారులు టెండర్ ప్రకటన విడుదల చేశారు, ఈ టెండర్లు తేది 13-3-2026 రోజున టెండర్ల సమర్పణ మరియు అదే రోజు టెండర్ దార్ల ప్రకటన వెలువరించడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం మాల ధారణ భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయాన్ని అన్ని విధాలుగా శోభాయమానంగా తీర్చిదిద్ది భక్తులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని ఆలయ అధికారులు తెలిపారు.

## ప్రమాదకరంగా కరెంట్ తీగలు..



**-విరిగిన కాసారం,వేలాడుతున్న తీగలు...**

**జమ్మికుంట, మార్చి 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరికి ప్రక్కన ఉన్న విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ స్థంభంపై ఉన్న కాసారం విరిగి వంగిపోయింది. దీనితో కరెంట్ తీగలు వేలడుతూ చెట్ల కొమ్మలకు తాకుతున్నాయి. కాసారం పూర్తిగా విరిగిపడుతుందేమో అని స్థానిక ప్రజలు,ఆసుపత్రి కి వచ్చే రోగులు భయాందోళనకు గురవుతున్నారు. ఆ దారి వెంట వెళ్ళాలంటే ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బిక్కు బిక్కు మంటూ వెళుతున్నారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే నూతన కాసారన్ని అమర్చి కరెంట్ తిగలకు తగులుతున్న చెట్టు కొమ్మలను తొలగించాలని స్థానిక ప్రజలు, ఆసుపత్రి కి వచ్చే రోగులు కోరుతున్నారు.

## ఉద్యమకారుల హామీలనూ వెంటనే నెరవేర్చాలని వినతి పత్రం..



**-సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్...**


**జమ్మికుంట//హుజురాబాద్,మార్చి 10( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారుల హామీలు వెంటనే నెరవేర్చాలని, 250 గజాల ఇంటి స్థలం, 25000 ల పెన్షన్, సంక్షేమ బోర్డు, ఉచిత బస్సు ప్రయాణం, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఈ హామీలను వెంటనే అమలు చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, ఉద్యమకారులను ఆదుకోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్,రాష్ట్ర కార్యదర్శి నీల నాగరాజు, జిల్లా కార్యదర్శి కనవేణి సతీష్, నియోజకవర్గ ఇంచార్జ్ ఆరే రమేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, పెద్ది కుమార్, గూడెపు సారంగపాణి, అక్కపెల్లి నవీన్, పట్టి సమ్మయ్య,రాజీరు, కుమార్, ఎండీ లాల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవు పాలు పోషకాహారానికి సహజ వనరు



**డెస్క్,** రోజువారీ ఆహారంలో ముఖ్యమైన పానీయం ఆవు పాలు చాలా ఇళ్లలో రోజువారీ ఆహారంలో భాగంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు చాలామంది పాలును తీసుకుంటారని పేర్కొంటున్నారు. టీ, కాఫీ, పెరుగు, పాలు పదార్థాల తయారీలో కూడా ఆవు పాలు విస్తృతంగా వినియోగిస్తున్నారని చెబుతున్నారు. పోషక విలువలు సమృద్ధిగా ఆవు పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి, విటమిన్ డి వంటి పోషకాలు ఉండటంతో శరీరానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎముకలు బలంగా ఉండేందుకు కాల్షియం ముఖ్యమని పేర్కొంటున్నారు. పిల్లల ఎదుగుదలకు కూడా పాలు ఉపకరిస్తాయని సూచిస్తున్నారు. ఆరోగ్య ప్రయోజనాలు పాలు శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతాయని వైద్యులు చెబుతున్నారు. నిద్రకు ముందు గోరువెచ్చని పాలు తాగితే మనసుకు ప్రశాంతత కలుగుతుందని కొందరు నిపుణులు పేర్కొంటున్నారు. పాలతో తయారయ్యే పెరుగు, నెయ్యి వంటి పదార్థాలు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. పరిశుభ్రతతో వినియోగం అవసరం పాలను ఎప్పుడూ బాగా మరిగించి మాత్రమే తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. నిల్వ చేసే పాత్రలు శుభ్రంగా ఉండాలని పేర్కొంటున్నారు. కొందరికి పాలకు అలర్జీ ఉండవచ్చని, అలాంటి వారు వైద్యుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. సరైన విధంగా తీసుకుంటే ఆవు పాలు ఆరోగ్యానికి ఉపయోగకరమైన పోషకాహారంగా నిలుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## చెక్క కుర్చీలు బలమైనవి, సహజమైనవి



**డెస్క్,** పాతకాలం నుంచి వినియోగంలో ఉన్న ఫర్నిచర చెక్క కుర్చీలు పాతకాలం నుంచి ఇళ్లలో విస్తృతంగా వినియోగిస్తున్న ఫర్నిచర్‌గా గుర్తింపు పొందాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా చెక్కతో తయారు చేసిన కుర్చీలు సాధారణంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. బలంగా ఉండటంతో పాటు దీర్ఘకాలం ఉపయోగించుకునే సామర్థ్యం ఉండటం దీని ప్రత్యేకతగా చెబుతున్నారు. సహజ పదార్థంతో తయారీ చెక్క కుర్చీలు పూర్తిగా సహజ పదార్థంతో తయారవుతాయని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల చేతిపనితో తయారయ్యే ఈ కుర్చీలు అందంగా ఉండటంతో పాటు మన్నికగా కూడా ఉంటాయని పేర్కొంటున్నారు. వివిధ రకాల చెక్కతో తయారైన కుర్చీలు మార్కెట్‌లో లభిస్తున్నాయని చెబుతున్నారు. ఇంటి అలంకరణలో భాగం చెక్క కుర్చీలు కేవలం కూర్చోవడానికి మాత్రమే కాకుండా ఇంటి అలంకరణలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో తయారైన కుర్చీలు ఇంటికి ప్రత్యేక అందాన్ని తీసుకువస్తాయని పేర్కొంటున్నారు. పర్యావరణానికి అనుకూలం చెక్కతో తయారైన ఫర్నిచర్ పర్యావరణానికి అనుకూలమైనదిగా భావించబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్లాస్టిక్ ఫర్నిచర్‌తో పోలిస్తే చెక్క ఫర్నిచర్ ఎక్కువ కాలం నిలుస్తుందని పేర్కొంటున్నారు. సరైన సంరక్షణతో చెక్క కుర్చీలు చాలా సంవత్సరాలు ఉపయోగించుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఐటీ సంస్థలు అప్రమత్తంగా ఉండాలి..




**న్యూఢిల్లీ,** పశ్చిమాసియా ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సమాచార సాంకేతిక సంస్థలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆ రంగానికి ప్రాతినిధ్యం వహించే నాస్కామ్ సూచించింది. యుద్ధ పరిస్థితులు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో సైబర్ దాడుల ముప్పు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో ఐటీ సంస్థలు తమ డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసుకోవాలని, భద్రతా వ్యవస్థలను కట్టుదిట్టం చేయాలని సూచించింది. సైబర్ కేటుగాళ్లు పరిస్థితిని ఉపయోగించుకుని సంస్థలపై దాడులకు పాల్పడే అవకాశం ఉందని నాస్కామ్ పేర్కొంది. అందువల్ల సైబర్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టే విధంగా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించింది. ఒకవేళ దాడులు జరిగినా కార్యకలాపాలు ఆగిపోకుండా వెంటనే పునరుద్ధరించే వ్యవస్థలను సిద్ధంగా ఉంచుకోవాలని ఐటీ కంపెనీలకు సూచించింది. ప్రస్తుతం భారత ఐటీ సంస్థల కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని నాస్కామ్ తెలిపింది. అయినప్పటికీ ఎలాంటి అనుకోని పరిస్థితులు తలెత్తినా వెంటనే ఎదుర్కొనేలా సంస్థలు తమ భద్రతా వ్యవస్థలను సమీక్షించుకుంటూ అవసరమైన మార్పులు చేసుకుంటున్నాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సైబర్ భద్రతకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో భారత ఐటీ సంస్థలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మినిమం బ్యాలెన్స్ లేకపోవడంతో ఖాతాదారులపై భారీ ఛార్జీలు





**న్యూఢిల్లీ,** బ్యాంకు ఖాతాల్లో కనీస నిల్వలు లేకపోవడంతో గత మూడు సంవత్సరాల్లో బ్యాంకులు ఖాతాదారుల నుంచి భారీ మొత్తంలో ఛార్జీలు వసూలు చేసినట్టు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రైవేటు రంగ బ్యాంకులు మాత్రమే ఈ కాలంలో సుమారు రూ. 11 వేల కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వరంగ బ్యాంకులు కూడా సుమారు రూ. 8 వేల కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రైవేటు రంగ బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అత్యధికంగా రూ. 3,800 కోట్లు కనీస నిల్వల నిబంధన పేరుతో ఖాతాదారుల నుంచి వసూలు చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఆ తర్వాత యాక్సిస్ బ్యాంకు సుమారు రూ. 2,700 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంకు దాదాపు రూ. 1,200 కోట్ల మేర వసూలు చేసినట్లు తెలిపారు. ఇక ప్రభుత్వరంగ బ్యాంకుల విషయానికి వస్తే పంజాబ్ నేషనల్ బ్యాంకు సుమారు రూ. 1,500 కోట్లు వసూలు చేయగా, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 1,200 కోట్లు, ఇండియన్ బ్యాంకు సుమారు రూ. 1,100 కోట్లు వసూలు చేసినట్లు వెల్లడించారు. అయితే దేశంలోని అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2020 మార్చి నుంచి కనీస నిల్వలపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని తెలిపారు. అదేవిధంగా గత ఏడాది నుంచి పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు కెనరా బ్యాంకు కూడా ఈ ఛార్జీలను తొలగించినట్లు కేంద్రం పేర్కొంది.

## ఇండియాకు మారిన ఫ్లిప్‌కార్ట్ ప్రధాన కార్యాలయం..




**న్యూఢిల్లీ,** దేశంలోని అతిపెద్ద ఆన్‌లైన్ వాణిజ్య సంస్థల్లో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ తన షేర్లను ప్రజలకు విక్రయించే ప్రక్రియకు కీలక అడుగు వేసింది. సంస్థ తన హోల్డింగ్ నిర్మాణాన్ని సింగపూర్ నుంచి తిరిగి భారత్‌కు మార్చే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ మార్పుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. దీంతో ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌కు ప్రధాన హోల్డింగ్ సంస్థగా ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ నిలిచింది. ఈ ప్రక్రియ పూర్తికావడంతో ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు పూర్తిగా భారతదేశంలో నమోదు చేయబడిన సంస్థగా మారింది. విదేశాల్లో నమోదు అయిన కంపెనీలు భారత స్టాక్ మార్కెట్లలో నేరుగా లిస్టింగ్ అవ్వలేని కారణంగా ఈ నిర్ణయం భవిష్యత్తులో షేర్ల విక్రయానికి కీలక దశగా భావిస్తున్నారు. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం ఫ్లిప్‌కార్ట్ ఇప్పటికే పబ్లిక్ లిస్టింగ్ కోసం ప్రముఖ పెట్టుబడి బ్యాంకులతో చర్చలు ప్రారంభించింది. గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ, జేపీ మోర్గాన్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ వంటి సంస్థలు ఈ ప్రక్రియలో భాగమయ్యే అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి. మార్కెట్ పరిస్థితులను బట్టి 2026 చివరలో లేదా 2027 ప్రారంభంలో షేర్ల విక్రయం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఫ్లిప్‌కార్ట్ సంస్థను 2007లో సచిన్ బన్సల్ మరియు బిన్నీ బన్సల్ బెంగళూరులో స్థాపించారు. ప్రస్తుతం ఈ వేదికకు దేశవ్యాప్తంగా 50 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్నారు. అలాగే 16 లక్షలకు పైగా విక్రేతలు తమ ఉత్పత్తులను ఈ వేదిక ద్వారా విక్రయిస్తున్నారు. సంస్థకు చెందిన లాజిస్టిక్స్ విభాగం దేశవ్యాప్తంగా సుమారు 22 వేల పిన్ కోడ్ ప్రాంతాలకు సరుకు పంపిణీ సేవలను అందిస్తోంది. 2018లో అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటాను కొనుగోలు చేసి కంపెనీ నియంత్రణను స్వాధీనం చేసుకుంది. అది భారత రిటైల్ రంగంలో జరిగిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా నిలిచింది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ తన నమోదిత కార్యాలయాన్ని భారత్‌కు మార్చడం దేశంలో వేగంగా ఎదుగుతున్న మూలధన మార్కెట్లకు నిదర్శనంగా నిలుస్తోంది. అలాగే భారతీయ స్టార్టప్ సంస్థలు తమ హోల్డింగ్ నిర్మాణాలను తిరిగి దేశానికి తీసుకువచ్చే కొత్త ధోరణికి కూడా ఇది ఉదాహరణగా భావిస్తున్నారు.

## ఫైనల్ మ్యాచ్‌లో నీళ్ల బాటిల్‌కు భారీ ధరలు..



**అహ్మదాబాద్,** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన టీ ఇరవై ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు వచ్చిన అభిమానులకు స్టేడియం లోపల విక్రయించిన వస్తువుల ధరలు షాక్‌కు గురిచేశాయి. సాధారణంగా బయట మార్కెట్‌లో సుమారు ఇరవై రూపాయలకు లభించే ఒక లీటర్ మంచినీళ్ల బాటిల్‌ను స్టేడియంలో రెండు వందల నుంచి మూడు వందల రూపాయల వరకు విక్రయించినట్లు అభిమానులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఈ విషయం పెద్ద చర్చకు దారి తీసింది. వీడియోల్లో ఒక అభిమాని నీళ్ల బాటిల్ ధర గురించి అడగగా అక్కడి సిబ్బంది నిర్మొహమాటంగా రెండు వందల రూపాయలు అని చెప్పిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనిపై అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడటానికి వేల రూపాయలు ఖర్చు చేసి వచ్చిన తమకు కనీస అవసరమైన తాగునీరు కూడా సరసమైన ధరలకు అందుబాటులో లేకపోవడం అన్యాయమని వారు వాపోతున్నారు. ఇక స్టేడియంలో ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించామని యాజమాన్యం పేర్కొన్నప్పటికీ, ఎక్కడా తాగునీటి సదుపాయం కనిపించలేదని అభిమానులు చెబుతున్నారు. ఫైనల్ మ్యాచ్ కావడంతో స్టేడియం ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. భద్రతా కారణాల దృష్ట్యా బయట నుంచి నీళ్ల బాటిళ్లను అనుమతించకపోవడాన్ని ఆసరాగా చేసుకుని విక్రేతలు అధిక ధరలు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపించారు. కేవలం నీళ్ల బాటిళ్లే కాకుండా స్నాక్స్ మరియు శీతల పానీయాల ధరలు కూడా సాధారణ ధరలకంటే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువగా ఉన్నాయని అభిమానులు పేర్కొన్నారు. భారీ మొత్తంలో టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్‌ను చూడటానికి వచ్చిన ప్రేక్షకులను ఇలా దోపిడీ చేయడం సరికాదని నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ ఘటనపై స్టేడియం యాజమాన్యం స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు.

## ఎట్టకేలకు ఓటీటీలోకి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'




**హైదరాబాద్,** మాస్ మహారాజా రవితేజ నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి రానుంది. ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 13న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి స్పందన పొందింది. అయితే డిజిటల్ ప్రీమియర్ కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఇప్పుడు మంచి వార్త అందింది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుని మార్చి 13 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ సినిమా అందుబాటులోకి రానుంది. దర్శకుడు కిషోర్ తిరుమల తెరకెక్కించిన ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో కూడిన వినోదాత్మక కథగా రూపొందింది. సినిమాలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటించారు. సునీల్, సత్య, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. థియేటర్లలో విడుదలైన దాదాపు అరవై రోజుల తర్వాత ఈ చిత్రం ఓటీటీలోకి వస్తుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రవితేజ ప్రత్యేక శైలిలో ఉండే వినోదం, కుటుంబ సెంటిమెంట్ కలిసి ఈ సినిమాను ప్రేక్షకులకు దగ్గర చేశాయి. ఈ నేపథ్యంలో వీకెండ్‌లో ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## 'రామాయణం' సెట్స్ ఫోటోలు లీక్ అన్న ప్రచారంపై క్లారిటీ



**ముంబై,** బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రానికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చ మొదలైంది. రాముడిగా నటిస్తున్న రణబీర్ కపూర్, సీత పాత్రలో కనిపించనున్న సాయి పల్లవి కలిసి ఉన్న ఫొటో సెట్స్ నుంచి లీక్ అయ్యిందంటూ నెట్టింట ప్రచారం సాగింది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ ఆ ఫొటోలు నిజమైనవి కావని స్పష్టం చేసింది. చిత్రబృందం తెలిపిన వివరాల ప్రకారం వైరల్ అవుతున్న చిత్రాలు అసలు 'రామాయణం' సెట్స్‌కు సంబంధించినవి కావని వెల్లడించారు. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన ఫేస్ స్వాప్ చిత్రాలని తెలిపారు. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' ధారావాహికలోని కొన్ని దృశ్యాలను తీసుకుని అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్ కపూర్, సాయి పల్లవి ముఖాలను ఎడిట్ చేసి ఈ ఫొటోలు తయారు చేసినట్లు వివరించారు. దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. రావణుడి పాత్రలో యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్ కనిపించనున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. చిత్రబృందం ప్రకారం 'రామాయణం' మొదటి భాగం 2026 దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే అధికారిక పోస్టర్లు మరియు మరిన్ని వివరాలను విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కూడా చిత్రబృందం అభిమానులకు సూచించింది.

## రెండ్రోజుల పాటు బాగా తిని, హాయిగా నిద్రపోతా సూర్యకుమార్ యాదవ్



**ముంబై,** టీమిండియా కెప్టెన్  టీ20 ప్రపంచకప్ విజయం అనంతరం తన తదుపరి ప్రణాళిక గురించి సరదాగా స్పందించాడు. భారీ టోర్నీని గెలిచిన తర్వాత తనకు ప్రస్తుతం ఒక్కటే ప్లాన్ ఉందని, ఇంటికి వెళ్లి మంచి భోజనం చేసి రెండు రోజులు హాయిగా నిద్రపోవాలని భావిస్తున్నానని తెలిపాడు. స్వదేశంలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి టైటిల్ కైవసం చేసుకున్న అనంతరం ముంబైలోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన సూర్య ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ విజయం కేవలం జట్టు సభ్యులదే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులదీ అని సూర్య పేర్కొన్నాడు. అభిమానులు తమతో సమానంగా సంబరాలు చేసుకున్నారని, అందరికీ అభినందనలు తెలియజేశాడు. భారత్‌లో ప్రపంచకప్ గెలవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతి అని, కోట్లాది మంది అభిమానుల మద్దతు మరియు ప్రార్థనల వల్లే ఈ ఘనత సాధ్యమైందని చెప్పాడు. ఈ విజయానికి మాజీ కెప్టెన్  ప్రోత్సాహం కూడా ఎంతో కారణమని సూర్య గుర్తు చేసుకున్నాడు. 2024లో రోహిత్ కెప్టెన్సీలో జట్టు టీ20 ప్రపంచకప్ గెలిచిందని, ఆ తర్వాత కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పుడు తనపై పూర్తి నమ్మకం ఉంచాడని తెలిపాడు. గత రెండు సంవత్సరాలుగా జట్టును విజయవంతంగా నడిపించామని, ఇప్పుడు ప్రపంచకప్ గెలవడంతో తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టిన ఆనందం ఉందని పేర్కొన్నాడు. టోర్నమెంట్‌కు ముందు రోహిత్ చెప్పిన మాటలు తమకు ఎంతో ధైర్యం ఇచ్చాయని సూర్య వివరించాడు. ఇక భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడిన సూర్య, 2028లో జరిగే ఒలింపిక్స్‌లో క్రికెట్ విభాగంలో భారత్‌కు స్వర్ణ పతకం అందించడమే తమ తదుపరి లక్ష్యమని తెలిపాడు. అదే ఏడాది మరో టీ20 ప్రపంచకప్ కూడా ఉండటంతో వరుసగా మూడోసారి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ధీమా వ్యక్తం చేశాడు. ప్రపంచకప్ గెలిచిన రాత్రి జరిగిన సంబరాల గురించి మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటల వరకు జట్టు సభ్యులంతా కలిసి సంబరాలు చేసుకున్నామని తెలిపాడు. ఒక జట్టుగా గెలిచినప్పుడు ఆనందాన్ని కూడా కలిసే పంచుకోవాలని భావించి అందరూ కలిసి ఆ విజయాన్ని ఆస్వాదించామని చెప్పాడు. వరుసగా ఐసీసీ టోర్నీలు గెలవడం వల్ల ఒత్తిడి ఉన్నప్పటికీ, సరైన సమయంలో రాణించగలిగామని సూర్య పేర్కొన్నాడు. ముంబై చేరుకున్న తర్వాతే ప్రపంచకప్ గెలిచిన ఆనందం పూర్తిగా అనుభూతి అవుతోందని, తన క్రికెట్ ప్రయాణం ప్రారంభమైన ముంబై నగరంతో తనకు ఎప్పటికీ ప్రత్యేకమైన అనుబంధం ఉంటుందని తెలిపాడు.

## టీ20 కప్ గెలిచిన మరుసటి రోజే 2027 ప్రపంచకప్‌పై గంభీర్ ప్రణాళిక




**అహ్మదాబాద్,** భారత జట్టు టీ20 ప్రపంచకప్ విజయం ఆనందంలో ఉన్న వేళ, జట్టు ప్రధాన కోచ్  భవిష్యత్ లక్ష్యాలపై కీలక ప్రకటన చేశాడు. 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ప్రణాళికలు ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ ఏడాది జరుగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముగిసేలోపు ఆ టోర్నీ కోసం పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధం చేస్తామని స్పష్టం చేశాడు. ఇటీవల అహ్మదాబాద్‌లోని లో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించిన భారత జట్టు, కెప్టెన్  నేతృత్వంలో టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత కొంత విశ్రాంతి తీసుకుని, ఐపీఎల్ ముగిసిన వెంటనే వన్డే ప్రపంచకప్ సన్నాహాలు ప్రారంభిస్తామని గంభీర్ పేర్కొన్నాడు. 2027 ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేదేశాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అక్కడి పిచ్‌లు ఎక్కువగా బౌన్సీగా ఉండే అవకాశం ఉండటంతో ఆ పరిస్థితులకు సరిపోయే ఆటగాళ్లను గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు. ఎంపిక కమిటీ, కోచ్‌లు కలిసి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తారని, ఐపీఎల్ 2026 ముగిసే సమయానికి భారత్ వద్ద పూర్తి ప్రణాళిక సిద్ధంగా ఉంటుందని గంభీర్ వెల్లడించాడు. ఇక ఐపీఎల్ ముగిసిన తర్వాత ప్రపంచకప్‌కు ముందు భారత్ దాదాపు ఇరవై ఐదు నుంచి ముప్పై వన్డే మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉందని గంభీర్ తెలిపాడు. కాబట్టి ప్రణాళికలను ఎంత త్వరగా ప్రారంభిస్తే జట్టుకు అంత మంచిదని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇదే సమయంలో జట్టు డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంపై వస్తున్న వార్తలపై గంభీర్ ఘాటుగా స్పందించాడు. జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లు తనతో సంతోషంగా లేకపోతే తాను ఆ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటానికి అర్థం లేదని, కానీ ప్రస్తుతం జట్టులో మంచి వాతావరణమే ఉందని స్పష్టం చేశాడు. భారత జట్టుపై మీడియా దృష్టి చాలా ఎక్కువగా ఉంటుందని, కాబట్టి జట్టులో ఏ సమస్య ఉన్నా అది దాచిపెట్టడం అసాధ్యమని గంభీర్ పేర్కొన్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com